జై జై గణేశా..

లంబోదరుడికి ఘనంగా భక్తుల పూజలు


ముషీరాబాద్: శివాలయం చౌరస్తాలో విఘ్నేశ్వరునికి పూజలు చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, బీజేపీ నాయకులు


ముషీరాబాద్: స్వామి వివేకానంద యూత్ ఏర్పాటు చేసిన గణేశ్‌కి పూజలు చేసిన ఎంపీ కె.లక్ష్మణ్


చిక్కడపల్లి: ఎస్ఆర్‌టీ క్వార్టర్స్ మండపంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్


గోల్నాక శంకర్‌నగర్‌లోని గణేశ్ మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ముషీరాబాద్‌లో వినాయకునికి సామూహిక హారతులు ఇచ్చిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ సతీమణి సరోజ, భక్తులు


ఖైరతాబాద్ గణపతి వద్ద పూజా కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఖైరతాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, తదితరులు


భోలక్‌పూర్‌లో విఘ్నేశ్వరునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ముప్పిడి నర్సింగ్‌రావు, నవీన్, బబ్లూ


రాంనగర్ టీఆర్‌టీ కాలనీలో గణపతి పూజలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, నిర్వాహకులు, భక్తులు


ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో లక్ష్మీగణపతి దేవాలయంలో పుష్పాలను ఆలయానికి తెస్తున్న పూజారులు


బాగ్‌అంబర్‌పేటలో.. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, తదితరులు


ముషీరాబాద్: గణపతికి నైవేద్యంగా 108 ప్రసాదాలను సమర్పించిన భక్తులు


చిక్కడపల్లి: వేలంలో లడ్డూను రూ.2,05,116 లక్షలకు దక్కించుకున్న కోళ్ల ఫ్యామిలీ


ముషీరాబాద్‌లో విఘ్నేశ్వరునికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహా


అంబర్‌పేట: పటేల్ నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్


రాంనగర్‌లో గణపతి పూజలో రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, నిర్వాహకులు సాయిసంతోష్


కవాడిగూడ గగన్ మహల్‌లో వేలంలోరూ.1.27 వేలకు లడ్డూను దక్కించుకున్న రామకృష్ణ


ముషీరాబాద్: గణనాథునికి పూజలు చేసిన అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ఎస్సై సుధాకర్, పూసగోరక్‌నాథ్


అంబర్‌పేట: నరేంద్రనగర్‌లో పూజలు చేసిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్


చిక్కడపల్లి: వినాయకుడికి వినతిపత్రం సమర్పిస్తున్న నిరుద్యోగులు


బర్కత్‌పుర: వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌శ్యామ్


ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర కీలకం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

రాంనగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం రాంనగర్‌లోని తన కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులు, నరేందర్‌యాదవ్, కె.శ్రీనివాస్, విజయ్‌కుమార్, అరుణకుమారి, మాలతీలత, ప్రేమలత, రాజ్‌కుమార్, వంశీ శ్రీలత, పుష్పలత, రాజారాం, రవీందర్, రాములు, లలి త, రాంబాబు, శ్రీనివాసాచారి, గణపతిశర్మ, తిరుపతిరెడ్డి, వివేక్, సోమేష్, మురళీధర్, రామకృష్ణగౌడ్‌ను దత్తాత్రేయ సత్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు నాయకులు పాల్గొన్నారు.


ప్రొ. కోదండరామ్‌ను సన్మానిస్తున్న టీజేఎస్‌నేతలు

ఘనంగా ప్రొ.కోదండరామ్ జన్మదిన వేడుకలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జనసమితి రాష్ట్రఅధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం టీజేఎస్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌యాదవ్ తదితరులు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుని కోదండరామ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

అంబర్‌పేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని అంబర్‌పేట సిఐ కిరణ్ కుమార్ గణేష్ మండప నిర్వాహకులకు సూచించారు, శుక్రవారం ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట పిఎస్ పరిధిలో మొత్తం 450 వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారని ఇప్పటివరకు 150 గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు ఆయన తెలిపారు. మరో 300 విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయని ఆయన తెలిపారు. సుమారు ఇద్దరు ఏసీపీ, ఇద్దరు సిఐలు,. ఆరు మంది ఎస్ఐలు, మరో 190 మంది మొత్తం 200 మంది పోలీసులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరితో పాటు మరో 60 మంది పోలీసులు కూడా బందోబస్తులో ఉంటారని తెలిపారు. విగ్రహాల ఊరేగింపును సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని ఆయన తెలిపారు. మండప నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించి నిమజ్జనం వేడుకలను ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి: కాలేరు

బర్కత్‌పుర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని ఉత్తరాదిమఠంలో జరుగుతున్న చతుర్మాస దీక్షల సందర్భంగా ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థ శ్రీపాదుల స్వామీజీని ఆయన సతీమణి కాలేరు పద్మతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత ఎంతో మహోన్నతమైనవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.


అప్పాజోస్యుల సత్యనారాయణకు పురస్కారం బహూకరిస్తున్న అతిథులు

ఆచార్య అనుమాండ్ల సాహిత్య పురస్కారం ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య పురస్కార ప్రదానోత్సవం శుక్రవారం త్యాగరాయగానసభలో జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. అనంతరం భూమయ్య 50వ రచన సి.నారాయణరెడ్డి కథాకావ్య సమాలోచనం సమాలోకనం, అప్పాజోస్యుల సత్యనారాయణ రచన పంచవటి ఆవిష్కరణ జరిగింది.

గురవే నమః

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


కవాడిగూడలో ఓ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, విద్యార్థులు, టీచర్లు


నల్లకుంట సత్యానగర్ కమ్యూనిటీహాల్‌లో ఉపాధ్యాయులను సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మురళీకృష్ణ, చిన్నారులు


బర్కత్‌పురలో ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సత్కరిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఏ.సూర్యప్రకాష్‌సింగ్



నృత్యగురువు జ్వాలాముఖిని సన్మానిస్తున్న నిర్వాహకులు


బీజేపీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో అడిక్‌మెట్‌లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు



గురు దేవో భవ..

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'గురు దేవో భవ' పేరుతో తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కీర్తి సిరికొండ శిష్య బృందం చేపట్టిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన అలరించింది.


టీచర్ సయ్యద్ అహ్మద్ భక్తియార్‌ను సన్మానిస్తున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

బ్రాహ్మణ పరిషత్‌కు రూ. 25కోట్ల నిధుల మంజూరుపై హర్షం

నల్లకుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విదేశీ విద్య, వివేకానంద విద్యానిధితో పాటు విదేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేయడం పై పలు బ్రాహ్మణ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం నల్లకుంటలోని బ్రాహ్మణ సంఘం కార్యాలయం తోపాటు పలు ప్రాంతాలలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ గౌరవ అధ్యడుడు గంగు ఉపేంద్రశర్మ, అధ్యక్షుడు పోచంపల్లి రమణా రావు, ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, గంగు నవీన్, వల్లూరి పవన్, రాష్ట్ర తదితరులు విలేకరులతో మాట్లాడారు. బ్రాహ్మణ సంఘాల బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్స్ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి డా.వింజమూరి సుధాకర్ కృషి వల్లే నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు మంజూరు చేసిన నిధులను వెంటనే లబ్ధిదారులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని వారు కోరారు. విదేశీ విద్య వివేకానంద విద్యానిధి విద్య కోసం జనవరి 2023లో విద్యార్థులకు మంజూరు పత్రాలు అందజేసిన నాటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా తీవ్ర జాప్యం చేసిందని ఆరోపించారు. దీంతో విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లిన విద్యార్థులు ఎన్నో ఇక్కట్లకు గురయ్యారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు అందించాల్సిన విదేశీ విద్య నిధులు మంజూరు చేయడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

జీఎస్టీ పన్నుపై భారీ మినహాయింపు సందర్భంగా బీజేపీ నేతల హర్షం


కార్పొరేటర్ కన్నె ఉమాదేవి ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నేతలు


ఇందిరాపార్కు చౌరస్తాలో మోది చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీ, బీజేపీ నేతలు


అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో..


నల్లకుంట: మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ యాకరఅమృత బీజేపీ నేతలు

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా రాయప్ప

కవాడిగూడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మద్దెల రాయప్ప నియమితులయ్యారు. ఈమేరకు ఆయన నియామకాన్ని శుక్రవారం పార్టీ కార్యాలయంలో పోరాట సమితి జాతీయ కమిటీ చైర్మన్, సుప్రింకోర్టు న్యాయవాది, వడ్ల మూరి కృష్ణ స్వరూప్ మద్దెల రాయప్పకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ తెలంగాణ లోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన ప్రస్తుత తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు ఉద్యమానికి గతంలో అండదండలు అందించారన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అనేది సర్కార్ దోపిడీ అని, మనువాదులు చేసిన సామాజిక రాజకీయ కుట్రలు అని అన్నారు.ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగతో కుమ్మక్కైన పాలక పార్టీలు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితాలో ని మెజారిటి 58 దళిత కులాలను విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఇతర సంక్షేమ, జీవన రంగాల్లో అవకాశాలు దక్కకుండా కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. దళితుల భవిష్యత్‌ను గొడ్డలి పెట్టులాంటి వర్గీకరణను రద్దు చేయకపోతే భవిష్యత్ లేదన్నారు. ఈనెల 15నుంచి తెలంగాణ వ్యాప్తంగా పర్యటన చేస్తామని బాధితులైన 58 కులాల దళిత ప్రజలను కూడగడతామని వారిలో చైతన్యం తీసుకువస్తామని చెప్పారు.

నవవధువు ఆత్మహత్య.. భర్త, అత్త అరెస్ట్

బర్కత్‌పుర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం వేధిస్తూ నవవధువు ఆత్మహత్యకు కారకులైన భర్త, అత్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాచిగూడ ఏసీపీ వై.హరీష్‌కుమార్ తెలిపారు. నింబోలిఅడ్డకు చెందిన అర్జున్‌ముంగానాలే (26) మంగళ్‌హాట్‌కు చెందిన కె.అక్షిత (17) గత ఏప్రిల్‌లో వివాహం జరిగింది. వరకట్నం కింద రూ.25 వేలు ఇవ్వాల్సి ఉండగా భర్త అర్జున్‌ముంగానాలే అత్త మందాబాయిలు వేధించడంతో అక్షిత బాత్రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆయన తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు వీరిద్దరిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రైలు ప్రయాణికురాలి బ్యాగు తస్కరణ

బర్కత్‌పుర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రైలు ప్రయాణికురాలి బ్యాగును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం నారాయణగూడకు చెందిన మైత్రీ బెనర్జీ (46) నాగర్‌సోల్‌లో కాచిగూడకు రావడానికి అజంత ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. మహారాష్ట్రలోని ముత్కేడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆమె బ్యాగును దొంగలు తస్కరించారు. ఆ బ్యాగులో రెండు సెల్‌ఫోన్‌లు, రూ.8 వేల నగదు, డెబిట్, ఆధార్ కార్డులు ఉన్నాయి. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ కోసం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్

రాంనగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉప్పు విజయ్‌కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆయన నియామకాన్ని ప్రకటించి నియామక పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన వాటా కోసం ఆర్.కృష్ణయ్యతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు.

ఫోన్‌లకు దూరం .. పుస్తకాలకు దగ్గర కావాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్


విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

బర్కత్‌పుర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గర కావాలని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పిలుపునిచ్చారు. ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. శుక్రవారం రాత్రి వైశ్య హస్టల్ ఆడిటోరియంలో ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ వేలూరు లింగయ్య గుప్తా 101వ జయంతి సందర్భంగా కళాశాల, పాఠశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైశ్య హస్టల్ ట్రస్ట్ బోర్డు ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, కోశాధికారి వెంపటి మధు, వైశ్య హస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పబ్బతి రవి ప్రసన్నకుమార్, కోశాధికారి రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.